రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 241 శనివారం13-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## గోదావరి పుష్కరాలు-2027: ఇప్పటినుంచే
# ప్రభుత్వం ఫోకస్

- 'దక్షిణ కుంభమేళా'గా అభివర్ణిస్తూ కేంద్రానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రతిపాదన
- తాత్కాలిక ఏర్పాట్లు కాకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని సీఎం ఆదేశం
- బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- కుంభమేళా నిర్వహణలో అనుభవమున్న కన్సల్టెంట్ల సేవలు తీసుకోవాలని నిర్ణయం



2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటినుంచే కార్యాచరణను ప్రారంభించింది. ఈ పుష్కరాలను 'దక్షిణ కుంభమేళా'గా పరిగణించి, భారీ ఏర్పాట్ల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని కోరాలని నిర్ణయించింది. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.పుష్కరాలు ప్రారంభం కావడానికి ఇంకా 22 నెలల సమయం ఉన్నప్పటికీ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దీర్ఘకాలిక ప్రణాళికతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కేవలం తాత్కాలిక ఏర్పాట్లతో సరిపెట్టకుండా, భవిష్యత్తు అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణలో గోదావరి నది ప్రవహించే బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం వంటి ప్రధాన పుణ్యక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, అందువల్ల ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు.



## యూరియా వస్తోంది

హైదరాబాద్:రాష్ట్రానికి మరో నాలుగు రోజుల్లో 27,650 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. యూరియా సరఫరాలపై వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి, కమిషనరేట్ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారం(ఆర్ఎఫ్‌సిఎల్) తిరిగి పునరుద్ధరించేలా మరోసారి కేంద్రాన్ని కోరాలని అధికారులను ఆదేశించారు. రా ష్ట్రంలోని రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు. బుధవారం ఒక్కరోజే పలురకాల కంపెనీల నుంచి 11, 930 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికిచేరుకుందన్నారు. గత రెండు రోజులుగా రాష్ట్రానికి 23000 మెట్రిక్ టన్నులు యూరియా వచ్చిందని, శనివారం వరకు సిఐఎల్, ఐపిఎల్, ఆర్‌సిఎఫ్, జిఎస్ఎఫ్‌సి, ఎస్‌పిఐసి కంపెనీల ద్వారా మరో 5,680 మెట్రిక్ టన్నులు రానున్నాయని మంత్రి వెల్లడించారు. దీంతో పాటు రాబోయే నాలుగు రోజుల్లో ఐఎఫ్ఎఫ్‌సివో, ఎంసిఎఫ్ఎల్, సిఐఎల్ కాకినాడ, ఎస్‌పిఐసి, క్రిబ్కోలతో పాటు కంపెనీల నుంచి 27,650 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానున్నదని మంత్రి వివరించారు. ప్రస్తు తం రాష్ట్రానికి వివిధ ఎరువుల కంపెనీల నుంచి 11 రేకులు రవాణాలో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ఎరువులు మిర్యాలగూడ, కరీంనగర్, మంచిర్యాల, పెద్దపల్లి, ఆదిలాబాద్, తిమ్మాపూర్, వరంగల్, సనత్ నగర్ రైల్వే రేక్ పాయింట్లకు చేరుకుంటాయని, క్రమంగా జిల్లాలకు చేరుతాయని తెలిపారు. దీంతో పాటు 12 నుంచి 18వ తేదీ వరకు మరో 11 రేకులు రాకకు ప్రణాళిక సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. రైతులకు ఎరువుల పంపిణీ అంతరాయం

మిగతా 2లో



## రాహుల్‌కు సిగ్గుందా?

**హైదరాబాద్:** తెలంగాణలో జరుగుతున్న ఎంఎల్ఎ చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సిగ్గుపడాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. 'ఇది రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో లేవనెత్తుతున్న ఓటు చోరీ కంటే దారుణమైన నేరం' అని పేర్కొన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన ప్రక్రియలో భాగస్వామి అయినందుకు రాహుల్ గాంధీకి సిగ్గుందా%ొ%? అని ప్రశ్నించారు. తెలంగాణలో కొనసాగుతున్న ఎంఎల్ఎల ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అవలంబిస్తున్న విధానాలపై కెటిఆర్ ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జాతీయ స్థాయిలో 'ఓటు చోరీ' గురించి నీతులు చెబుతున్న రాహుల్ గాంధీ, తెలంగాణలో జరుగుతున్న 'ఎంఎల్ఎల చోరీ' గురించి మాట్లాడకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. బిఆర్ఎస్ టికెట్లపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంఎల్ఎలు, ఇప్పుడు తాము పార్టీ మారలేదంటూ చేస్తున్న వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు.ఇంత బహిరంగంగా, సిగ్గు లేకుండా జరుగుతున్న ఫిరాయింపు రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యాన్ని చూసి రాహుల్ గాంధీ సిగ్గుపడాలని విమర్శించారు. పార్టీ మారిన ప్రతి ఎంఎల్ఎను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిసి, వారితో దిగిన ఫోటోలను కెటిఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. వీళ్ళను మీరు గుర్తుపట్టగలరా%ొ% అంటూ ఆ ఫోటోలను చూపిస్తూ రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎంఎల్ఎలు, ఇప్పుడు తాము కాంగ్రెస్‌లో చేరలేదని

మిగతా 2లో



## జిహెచ్ఎంసి, హైడ్రాకు హైకోర్టు నోటీసులు

ఓ స్థల వివాదంలో జిహెచ్ఎంసి, హైడ్రాకు హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ సమీపంలో సుమారు రూ. 100 కోట్ల విలువ చేసే రెండు వేల గజాల స్థలాన్ని ఇటీవల కాలంలో హైడ్రా స్వాధీనం చేసుకుంది. ఈ క్రమంలో సదరు స్థలం తనదేనంటూ సత్యనారాయణ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం విచారించింది. జిహెచ్ఎంసి, హైడ్రా తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఆ స్థలం జిహెచ్ంఎసి, హైడ్రాకు చెందినదని కోర్టుకు తెలిపారు. వాదన విన్న ధర్మాసనం హైడ్రాకు, జిహెచ్ఎంసికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

## గిరిజన సంక్షేమ శాఖకు రూ.11 కోట్లు విడుదల



రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖలో వివిధ చెల్లింపుల కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలు రూ.11 కోట్లు విడుదల చేశామని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఈ ఏడాది జూలై, ఆగస్టు- నెలలకు గాను టీజీడబ్ల్యుఆర్‌ఈఐ సొసైటీకి చెందిన కాంట్రాక్టు, ఔట్సోర్స్, పార్ట్ టైట్కమ్ సిబ్బందికి, సబ్జెక్ట్ అసోసియేట్స్, హెడ్‌ఆఫీస్లో పనిచేస్తున్న సిబ్బందికి, అలాగే స్వీపింగ్, శానిటేషన్, కేటరింగ్ సేవలకు సంబంధించి రెమ్యునరేషన్, సర్వీస్ ఛార్జీలు కింద రూ.11.53 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్సీ,

మిగతా 2లో



## నేపాల్ హింసాకాండలో 51కి చేరిన మృతుల సంఖ్య

## సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్ లు దక్కని పరిస్థితి : భట్టి



హైదరాబాద్: కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. గ్రీన్ ఎనర్జీలో కూడా సింగరేణి సంస్థ ప్రవేశించిందని, రాగి, బంగారం మైనింగ్ ఏ సంస్థ చేసినా.. సింగరేణికి 37.75 శాతం వాటా దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్ లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో, కర్ణాటకలో రాగి, బంగారం, మైనింగ్ గనుల తవ్వకాల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొన్నదని భట్టి తెలియజేశారు. కీలక ఖనిజాల తవ్వకాల కోసం సింగరేణి గ్లోబల్ అనే పేరుతో

మిగతా 2లో

దిన పత్రిక తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!



# గోదావరి పుష్కరాలు- 2027: ఇప్పటినుంచే ప్రభుత్వం ఫోకస్

ు. రోజుకు రెండు లక్షలకు పైగా భక్తులు వచ్చినా తట్టుకునేలా రోడ్లు, పార్కింగ్, తాగునీరు, స్నానఘట్టాలు, వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు.రాష్ట్రంలో గోదావరి నది సుమారు 560 కిలోమీటర్ల మేర ప్రవహిస్తుండగా, 74 ఘాట్లను పుష్కరాల కోసం సిద్ధం చేయాలని ప్రతిపాదించారు. ప్రతి ప్రధాన ఆలయం, ఘాట్ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించి, స్థానిక అధికారులు, ఆలయ కమిటీలతో చర్చించి సమగ్ర ప్రాజెక్టు నివేదికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాల్లో కుంభమేళా, పుష్కరాల నిర్వహణలో అనుభవం ఉన్న కన్సల్టెంట్ల సేవలను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.

ఈ భారీ ఏర్పాట్ల కోసం స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి కూడా నిధులు సమీకరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పర్యాటక, నీటిపారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేసి పుష్కరాల నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# యూరియా వస్తోంది

లేకుండా ఉండేందుకు రైతు వేదికలలో సేల్ పాయింట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఎరువులు రాగానే వాటిని వెంటనే రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.విత్తన రంగంలో పరస్పర సహకారంతో రైతులకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీడ్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఆఫ్రికన్ ప్రతినిధులు శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం వ్యవసాయ రంగం, విత్తనోత్పత్తి రంగంలో సాధించిన ప్రగతిని వివరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలను, విత్తనోత్పత్తి రంగంలో ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో సాధించిన విజయాలు మంత్రి వెల్లడించారు. దేశం అవసరాల కోసం రాష్ట్రం విత్తన హబ్‌గా రూపుదిద్దుకుందని, 60 శాతం విత్తనాలు రాష్ట్రం నుంచే వెళుతుందని మంత్రి పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంతో ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఆఫ్రికన్ ప్రతినిధులకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో విత్తన రంగంలో సహకారాన్ని పెంపొందించుకోవాలని ఆఫ్రికన్ ప్రతినిధులు ఆకాంక్షించినట్లు మంత్రి తెలిపారు.

# రాహుల్‌కు సిగ్గుందా?

చెప్పడాన్ని ప్రశ్నించారు. 'అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటున్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా..?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు. 'ఇది ఎంఎల్ఎల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎంఎల్ఎల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు.తెలంగాణలో ఎమ్మెల్యే చోరీపై రాహుల్‌గాంధీ సిగ్గుపడాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుకాయిస్తున్న ఫిరాయింపుదారుల తీరుపై స్పందించాలని డిమాండ్ చేశారు. నిర్లజ్జగా ఫిరాయింపు రాజకీయాలు చే స్తూ ప్రజాస్వామ్యానికి కాంగ్రెస్ తలవంపులు తెస్తున్నందుకు రాహుల్ తలదించుకోవాలని విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యంపై నమ్మకంటే పార్టీమారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణలోని చోటే భాయ్‌కి ఢిల్లీలోని బడే భాయ్ పహారా కాస్తున్నారని కేటీఆర్ ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ సీఎంకు చీమకుట్టకుండా బీజేపీ కాపాడుతున్నదని దుయ్యబట్టారు. ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నా రేవంత్‌రెడ్డి ఎన్ని స్కాంలకు పాల్పడ్డా బీజేపీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని దెప్పిపొడిచారు. గ్రూప్-1 అ వకతవకలపై ఆ పార్టీ స్పందించకపోవడమే నిదర్శనమని విమర్శించారు. పరీక్ష రద్దుచేయాలని హైకోర్టు ఆదేశించినా బీజేపీ రాష్ట్ర నేతలు నోర్లెందుకు తెరవడంలేదని నిలదీశారు. 'విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసి, నేరపూరిత నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్‌ను వెనకేసుకు రావడంలో ఆంతర్యమేమిటి? పరీక్షలు రద్దు చేయాలని నిరుద్యోగలోకం గగ్గోలు పెడుతుంటే మౌనమెందుకు?' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో చీటికి మా టికీ సీబీఐ విచారణ చేయించాలని ఒంటికాలిపై లేచిన ఆపార్టీ నేతలు కాంగ్రెస్ స్కాంలపై ఎందుకు సీబీఐ విచారణ కోరడంలేదని నిలదీశారు. గ్రూప్-1 ఉదంతమే రేవంత్-బీజేపీల రహస్య మైత్రికి తాజా ఉదాహరణ అని వ్యాఖ్యానించారు.

# గిరిజన సంక్షేమ శాఖకు రూ.11 కోట్లు విడుదల

ఎస్టీ వెల్ఫేర్ ఉద్యోగులను విస్మరించిందని విమర్శించారు. ఉద్యోగుల, విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగానే ఆయన నిధులు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. 2025 ఏప్రిల్- నుంచి ఆగస్టు కాలానికి సబ్జెక్ట్ అసోసియేట్స్, సీనియర్ ఫ్యాకల్టీ, గేమ్స్ కోచ్‌ల జీతాల కోసం రూ.2.38 కోట్లు విడుదల చేశామని తెలిపారు. జూలై, ఆగస్టు-2025 నెలలకు గాను ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి రూ.0.22 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. జూలై-2025 వరకు స్వీపింగ్, శానిటేషన్, కేటరింగ్ సేవలకు రూ.1.04 కోట్లు సర్వీస్ ఛార్జీలుగా విడుదల చేశామని వివరించారు. జూలై, ఆగస్ట్ నెలలకు సంబంధించిన రూ.9 కోట్లను విడుదల చేశామని మంత్రి స్పష్టం చేశారు.18 నియోజకవర్గాలల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల రాష్ట్ర వ్యాప్తంగా 18 నియోజకవర్గాలల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ప్రారంభమయ్యాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చెప్పారు. గత ప్రభుత్వానికి ప్రగతి భవన్ కట్టుకోవడానికి నిధులు ఉన్నాయి గానీ ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించలేదని అన్నారు. తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభించటం కాకుండా గ్రీన్ ఛాలెంజ్ ద్వారా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. పాఠశాలలు, విద్యార్థుల పట్ల ప్రతిపక్షాలు రాజకీయం చేయకూడదని, సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో ఎప్పుడు భోజనం చేయలేదని అన్నారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేశారని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ శాఖలకు నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరాం ఎస్సీ, ఎస్టీ శాఖలకు కేంద్రం నుంచి మరిన్ని నిధులు కేటాయించాలని, స్కాలర్షిప్‌ల్లో కేంద్రం వాటా పెంచాలని కేంద్రాన్ని కోరామని మంత్రి పేర్కొన్నారు. చదువుకుంటూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారి కోసం అశోక్ నగర్ ప్రాంతంలో నూతన ఎస్సీ హాస్టల్ ప్రారంభించాలనే ఆలోచన తమ ప్రభుత్వం చేస్తోందని చెప్పారు. హైదరాబాద్ నగరంలోని సిఎస్ఆర్ ఫండ్ తో సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని వివరించారు. గ్రూప్ 1 విషయంలో బట్ట కాల్చి మీద వేయడం కాదని,.ఆధారాలు ఉంటే నిరూపించి బయటపెట్టాలని హితవు పలికారు. అనవసరంగా ప్రభుత్వంపై ఆరోపణలు చేసే వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. షేక్ పేట, ధర్మపురిల్లో రూ.24 లక్షలతో మోడ్రన్ కిచెన్లను పైలట్ ప్రాజెక్టు కింద చేపడుతున్నామని చెప్పారు.

# ఆయేషా మీరా హత్య కేసులో కీలక మలుపు

2007లో విజయవాడలో జరిగిన బి ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసును సుదీర్ఘంగా పలుమార్లు పోలీసులతో పాటు సిబిఐ కూడా విచారించాయి. నిర్దోషిగా విడుదలైన సత్యంబాబుపై 376, 302 సెక్షన్లు నమోదుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే తెలపాలని సిబిఐ కోర్టు అయేషా తల్లిదండ్రులు బాషా, సంషేద బేగంకు శుక్రవారం నోటీసులు ఇచ్చింది. సిబిఐ దర్యాప్తు పూర్తి చేసి నివేదికను కోర్టుకు సమర్పించడంతో ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. అయేషా మీరా హత్య జరిగి 18 ఏళ్లు గడిచిపోతున్నా అసలు నిందితులు ఎవరో తేల్చడంలో పోలీసులు, సిబిఐ కూడా విఫలమయ్యాయి. ఇంకా చెప్పాలంటే అసలు నిందితుల్ని వదిలేసి అమాయకుల్ని అరెస్టు చేసి ఆ తర్వాత కోర్టు ఆదేశాలతో వదిలేసిన సందర్భాలున్నాయి. ఇలా గతంలో ఆమెను రేప్, హత్య చేశాడని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన అనుమానితుడు సత్యంబాబుపై సెక్షన్ 376, సెక్షన్ 302 కింద అభియోగాల నమోదుకు సంబం ధించి ఇప్పుడు తల్లితండ్రుల అభిప్రాయం తెలుసుకోవాలని సిబిఐ కోర్టు నిర్ణయించింది. దీంతో ఆయేషా మీరా తల్లితండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్ బాషాకు విజయవాడ సిబిఐ కోర్టు ఈనెల 19న విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపింది. దీంతో వారు 19న కోర్టుకు హాజరై సత్యంబాబు విషయంలో ఏం చెప్పబోతున్నారనేది కీలకంగా మారింది. గతంలో అసలు నిందితుల్ని వదిలేసి సత్యంబాబును



అక్రమంగా అరెస్టు చేశారంటూ ఆయేషా మీరా తల్లితండ్రులు ఆరోపించారు. ఆ తర్వాత ప్రజాసంఘాలు కోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపి సత్యంబాబును విడుదల చేశారు. ఆ తర్వాత సిబిఐ ఈ కేసులో మరోసారి దర్యాప్తు చేపట్టింది. అలాగే ఖననం చేసిన ఆమె మృతదేహాన్ని కూడా మరోసారి బయటికి తీసి రీపోస్టు మార్టం నిర్వహించింది. అయినా వాస్తవాలు వెలుగు చూడలేదు. ఈ కేసులో సిబిఐ నిర్లక్ష్యంపై ఆయేషా మీరా తల్లితండ్రు లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని పలువురు రాజకీయ నేతల్ని, అధికారుల్ని కలిసి వినతులు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది.ఈ నేపథ్యం లో ఇప్పుడు ఉన్నట్లుండి విజయవాడ సిబిఐ కోర్టు తల్లితండ్రులకు ఇచ్చిన నోటీసులు, అందులోనూ సత్యంబాబుపై అభియోగాలపై కావడం సంచలనం రేపుతోంది. 2007 డిసెంబర్ 27న విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలోని హాస్టల్‌లో 17-19 ఏళ్ల ఆయేషా మీరాని అత్యా చారం చేసి హత్య చేశారు. పిడతల సత్యంబాబును నిందితుడిగా గుర్తించి 2010లో కోర్టు జీవిత ఖైదు విధించారు. కానీ 2017లో హైకోర్టు అతన్ని నిర్దోషిగా విడుదల చేసింది. 2018లో హైకోర్టు ఆదేశాలతో సిబిఐకి కేసు అప్పగించారు. 2018 నుంచి 7 ఏళ్ల పాటు దర్యాప్తు చేసిన సిబిఐ, జూన్ 2025లో తుది నివేదికను హైకోర్టు సూచనలతో విజయవాడ సిబిఐ స్పెషల్ కోర్టుకు సమర్పించింది.

260 మంది సాక్షులను విచారించారు. సత్యంబాబు స్వగ్రామంలో అతన్ని ప్రశ్నించారు. ఆయేషా మృతదేహాన్ని ఖననం చేసి రీ-పోస్ట్ మార్టం, డీఎన్ఏ టెస్టులు చేశారు. మొదటి దర్యాప్తు లో ఆధారాల ట్యాంపరింగ్‌పై 50 పోలీసులు, సాక్షులను ప్రశ్నించారు.సిబిఐ నివేదికలో అసలు దోషులు ఎవరు? అన్నది నివేదిక ఇంకా పూర్తిగా బయటకు రాలేదు. కోర్టుకు సీల్డ్ కవర్‌లో సమర్పించారు. అయితే కోర్టు తాజాగా సత్యంబాబుపై సెక్షన్లు 376, 302 కింద అభియోగాలు నమో దు చేయాలని సిబిఐ సూచించినట్టు, దానికి అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోర్టు అడిగింది. తల్లిదండ్రులు సెప్టెంబర్ 19న కోర్టులో హాజరు కావాల్సి ఉంది.

# చెరువుల్లోకి చేప పిల్లలు రెడీ

రాష్ట్రంలో ఉచిత చేపపిల్లల పంపిణీ పథకం కింద చెరువుల్లో చేపపిల్లల టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. 28 జిల్లాలకు శుక్రవారం టెండర్లు ఖరారు అయ్యాయి. నాలుగు జిల్లాల్లో టెండర్లు రాలేదు. హైదరాబాద్ జిల్లాలో చెరువులు లేకపోవడంతో టెండర్ నోటిఫికేషన్ ఇవ్వలేదు. టెండర్లు దాఖలు కాని జిల్లాలు కామారెడ్డి, కరీంనగర్, మెదక్, నిర్మల్ ఉన్నాయి. ఈ జిల్లాల విషయంలో అధికారులు తదుపరి నిర్ణయం తీసుకోనున్నారు. శుక్రవారం ఖరారైన 28 జిల్లాల టెండర్ల ప్రక్రియ పూర్తి అయినందున ఎంపికైన కాంట్రాక్టు ఏజెన్సీలను అధికారులు తనిఖీలు నిర్వహించనున్నారు. ఎంపికైన ఏజెన్సీ వద్ద ఉన్న చేపపిల్లల సామర్థం, సరఫరా చేసేందుకు అనుసరించాల్సిన మార్గాలను అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిజేస్తారు.రాష్ట్రంలో ప్రస్తుతం 6,152 మత్య సహకార సొసైటీలు ఉండగా, ఆయా మత్య సహకార సొసైటీల్లో దాదాపు 4.25 లక్షల మంది గంగపుత్రులు, బెస్తలు, గూడ్ల, ముదిరాజ్‌లు, మత్యకార్మికులు సభ్యులుగా ఉన్నారు. హైదరాబాద్ మినహా 32



జిల్లాల పరిధిలో దాదాపు 26వేలకు పైగా జలాశయాల్లో సుమారు 84 కోట్ల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేసేందుకు వీలుగా ఈ ఏడాది చేపపిల్లల సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.122.22 కోట్లు కేటాయించింది. మత్యశాఖ అధికారులు జిల్లాల వారీగా ఆన్ లైన్ టెండర్లను పిలిచారు.గత తొమ్మిది సంవత్సరాలుగా చెరువుల్లో ఉచిత చేప పిల్లల పథకం కొనసాగుతోంది. అయితే గత రెండేళ్లుగా చేపపిల్లలు సరఫరాలో అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణల నేపథ్యంలో చేపపిల్లలను సరఫరా చేసిన ఏజెన్సీలకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు నిలిపివేసింది. ఇందుకు కారణాలు లేకపోలేదు. చేప పిల్లలు సరఫరా చేసిన కొందరు కాంట్రాక్టర్లు హైకోర్టు నుంచి ఆదేశాలు తీసుకురావడంతో వారికి బిల్లులు ఇచ్చినట్లు సమాచారం. వాస్తవానికి గత ప్రభుత్వంలో చేపపిల్లల కొనుగోలు ప్రక్రియకు అనుసరించిన విధానాలు, చేప పిల్లల సైజు వివరాలు, సరఫరా చేసిన చేప పిల్లల సంఖ్యా వివరాలకు పొంతన లేకపోవడంతో అక్రమాలు చోటుచేసుకున్నాయని కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా ఒక నిర్ణయానికి వచ్చింది.

## సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్ లు దక్కని పరిస్థితి : భట్టి

వెళ్తుందని, దేశంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలంతో కొన్నాళ్లుగా సింగరేణి పాల్గొనడం లేదని చెప్పారు.సింగరేణి సంస్థ వేలంలో ఎందుకు పాల్గొనడం లేదో తాము పరిశీలించామని అన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్ లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయని, సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాక్ లు దక్కడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. కొత్త బ్లాక్ లు కేటాయించకపోవడంతో సింగరేణి సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్ లు దక్కని పరిస్థితి వస్తోందని, కొత్త బ్లాక్ లు రాకుంటే సింగరేణి మూసి వేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. సింగరేణికి కొత్త బ్లాక్ లు రాకపోవడంతో ఆ సంస్థతో పాటు రాష్ట్రానికి నష్టం అని హెచ్చరించారు. వేలం ద్వారా పొందే రాయల్టీ ఆ రాష్ట్రాలకే చెందుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## నేపాల్ హింసాకాండలో 51కి చేరిన మృతుల సంఖ్య


నేపాల్‌లో ఇటీవలి జెన్ జడ్ ఉద్యమంలో చెలరేగిన హింసాకాండలో మృతుల సంఖ్య 51కి చేరుకుంది. మృతులలో కొందరు మంటలలో చిక్కుకుని సజీవ దహనం చెందారు. ఉత్తర ప్రదేశ్‌లోని గజియాబాద్ నివాసి 57 సంవత్సరాల మహిళ రాజేష్ గోలా ఖాట్మండులోని హ్యాత్ రిజెన్సీ హోటల్‌లో బస చేసిన దశలో మృతి చెందారు.ఆమె వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఎక్కువ మంది యాత్రికులు ఉంటున్న ఈ హోటల్‌కు నిరసనకారులు నిప్పుపెట్టారు. బయటపడే ఆమె నాలుగో అంతస్తు నుంచి కిందికి దూకే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. భర్త రాంవీర్ సింగ్ గోలాతో కలిసి ఆమె నేపాల్ పర్యటనకు వెళ్లారు. ఈ నెల 7వ తేదీన హోటల్‌లో ఉండగా దుర్ఘటన జరిగింది. తగులబడుతున్న హోటల్ గదుల్లో నుంచి టూరిస్టులను బయటకు తీసుకువచ్చేందుకు సిబ్బంది యత్నించింది.పై అంతస్తుల్లోని వారు కిటికీల నుంచి కిందికి దూకేందుకు పరుపులు అమర్చారు. ఈ క్రమంలో భర్త సురక్షితంగానే బయటపడ్డా, ఈ మహిళ తీవ్రగాయాలతో తరువాత చనిపోయారు. తల్లి మరణంపై కుమారుడు విశాల్ ఆవేదనతో స్పందించారు. మంటలు చెలరేగిన దశలో తల్లి తండ్రి ఒకరికొకరు దూరం అయ్యారని, తన తండ్రితో కలిసి ఉండి ఉంటే ఆమె సురక్షితంగా బతికేదేమో అని తెలిపారు. నేపాల్ హింసాకాండలో మృతుల సంఖ్య ఇతర వివరాలను ఖాట్మండూ సీనియర్ పోలీసు అధికారి రమేష్ థాపా , నేపాల్ పోలీసు వర్గాల అధికార ప్రతినిధి హోదాలో విలేకరులకు తెలిపారు. భారతీయ మహిళ కూడా మృతుల్లో ఉన్నారని నిర్ధారించారు. స్థానిక త్రిభువన్ యూనివర్సిటీ సంబంధిత ఆసుపత్రిలో కనీసం 36 భౌతిక కాయాలను భద్రపరిచి ఉంచారు.పోస్టు మార్టం తరువాత బంధువులకు అప్పగిస్తారని పోలీసు అధికారి తెలిపారు. మృతులలో ముగ్గురు పోలీసులు ఇతరులు నేపాల్ పౌరులు ఉన్నారు. సోమవారం జెన్ జడ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలు పార్లమెంట్ భవనం వెలుపల ఉధృతస్థాయిలో జరిగాయి. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు జరిపిన కాల్పుల్లో 19 మంది మృతి చెందారని, వీరిలో ఎక్కువ మంది విద్యార్థులే అని పోలీసు అధికార ప్రతినిధి చెప్పారు.

## 15 నుంచి వృత్తి విద్యా కాలేజీలు నిరవధిక బంద్




రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కానందుకు నిరసనగా ఈ నెల 15 నుంచి వృత్తి విద్యా కళాశాలల నిరవధిక బంద్ చేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్(ఫతి) ప్రకటించింది. ఇంజినీర్స్ డే సందర్భంగా ఈ నెల 15 నుంచి ఇంజనీరింగ్ సహా ఫార్మసీ, ఎంబిఎ, ఎంసిఎ, నర్సింగ్, బి.ఇడి తదితర 200 కళాశాలలు బంద్‌లో పాల్గొంటాయని ఫెడరేషన్ చైర్మన్ రమేష్ వెల్లడించారు. ఈ కాలేజీల్లో సుమారు 10 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో సిబ్బందికి వేతనాలు కూడా చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వృత్తి కాలేజీల బంద్‌పై శుక్రవారం ఫెడరేషన్ నాయకులు రమేష్, కృష్ణారావు, సునీల్‌కుమార్, రాందాస్ తదితరులు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు.పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో బంద్ పాటించాలని నిర్ణయించామని ఫెడరేషన్ నాయకులు తెలిపారు.ఈనెల 30లోగా పెండింగ్‌లో ఉన్న రూ. 10 వేల కోట్ల బకాయిలు విడుదల చేస్తే, దసరా తర్వాత యధావిధిగా కాలేజీలు కొనసాగుతాయని, లేనిపక్షంలో నిరవధిక బంద్ కొనసాగిస్తామని హెచ్చరించారు. అయితే రూ.1200 కోట్లకు ఇప్పటికే టోకన్లు విడుదలయ్యాయని, వెంటనే ఆ మొత్తాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దసరా పండుగకు కూడా తమ సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని దీనస్థితిలో ఉన్నామని, దాంతో సిబ్బంది నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నామని వాపోయారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## టేకాఫ్ సమయంలో ఊడిన చక్రం




గుజరాత్ లోని కాండ్లా విమానాశ్రయం నుంచి శుక్రవారం నాడు ముంబైకి వెళ్తున్న స్పేస్ జెట్ విమానం టేకాఫ్ సమయంలో ఒక చక్రం ఊడిపోయింది. అయితే, పైలెట్ లు విమానం ముంబై చేరిన తర్వాత సురక్షితంగా విమానాన్ని ల్యాండింగ్ చేశారు. దీంతో ప్రయాణికులకు పెద్ద ప్రమాదం తప్పింది. విమానంలోని ఒక ప్రయాణీకుడు చక్రం ఊడిపోతున్న వీడియోను చిత్రీ కరించాడు. విమానం చక్రం పడిపోయిందని, అతడు పదేపదే చెప్పడం వీడియోలో విన్పించింది. క్యూ 400 టర్బోప్రాప్ విమానం టేకాఫ్ అయిన తర్వాత రన్ వే పై దాని బయటచక్రం కన్పించినట్లు ఎయిర్ లైన్స్ తెలిపింది. కాండ్లాలో టేకాఫ్, ముంబైలో ల్యాండింగ్ రెండూ సురక్షితంగా జరిగాయి. ముందు జాగ్రత్తగా, ముంబై విమానాశ్రయంలో తాత్కాలిక అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానం టేకాఫ్ సమయంలో చక్రం ఊడిపోయిన విషయం తెలిసి ఆందోళన చెందిన ప్రయాణీకులు సురక్షితంగా ముంబైలో ల్యాండ్ కావడంతో అమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు.

## రాష్ట్రంలో రెండు రోజుల పాటు అతిభారీ వర్షాలు

బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంకు తోడు అల్పపీడన ప్రబావంతో రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలో శనివారం రాష్ట్రంలో నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్క భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

శనివారం13 సెప్టెంబర్ 2025

## బునాదిపురం గ్రామంలో నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే మెగా రెడ్డి





తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 12 పెబ్బేరు మండలంలోని బునాదిపురం గ్రామంలో నీటి సమస్యలను తీర్చిన గౌరవ ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి సార్ గారు గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి మోటర్ కాలిపోయి నీళ్ల సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజల ఇబ్బందులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరవ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సార్ దృష్టికి తీసుకపోగానే వెంబడే స్పందించి కొత్త మోటర్ ను ఇప్పించడం జరిగింది మా బునాది పురం గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే మెగా రెడ్డి సార్ గారికి ధన్యవాదాలు తెలియజేయడమైనది

## ఆళ్లపల్లి పి హెచ్ సి పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం.

## వైద్య శిబిరంలో పాల్గొన్న స్పెషలిస్టులు.





తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 12.ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్యాల పట్ల ప్రత్యేక దృష్టి సారించిన ఐటీడీఏ పీవో రాహుల్. ఆళ్లపల్లిలో పి హెచ్ సి పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం.వైద్య శిబిరంలో పాల్గొన్న స్పెషలిస్టులు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ ఐఏఎస్ ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలుతుండడంతో జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఆళ్లపల్లి పి హెచ్ సి పరిధిలోప్రత్యేక వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేపించారు.. ఈ క్యాంపును జిల్లా డి ఎం ఎం హెచ్ ఓ , అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ పర్యవేక్షించారు.. ఆళ్లపల్లి పి హెచ్ సి వైద్యులు డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ అరవపల్లి రేవంత్ ఆధ్వర్యంలో సమన్వయంతో మండల వ్యాప్తంగా ప్రచారాలు నిర్వహించి క్యాంపును ఇల్లందు వైద్య విధాన పరిషత్ స్పెషలిస్టులు డాక్టర్ కనకరాజు యం. ఎస్. జనరల్ సర్జన్ ,డాక్టర్ శేఖర్ యం.డి... జనరల్ ఫిజీషియన్ . డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మా యం.డి.ఎస్... దంత వైద్య నిపుణులు, సర్జన్, డాక్టర్ సోనికా.యం.బి.బి.ఎస్.డి.సి. హెచ్ పిల్లల వైద్య నిపుణులు.. ఆప్తమాలజీ అసిస్టెంట్ బద్రు. పాల్గొని సేవలందించారు. సీజనల్ వ్యాధులు ప్రభులుతున్న సమయంలో క్యాంపు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని క్యాంపులో వైద్య సేవలు అందుకున్న ప్రజలు అంటున్నారు. శిబిరంలో రోగులకు ఛాతి ఎక్రేలు, చిన్నపిల్లలకు వైద్య సేవలు,దంత సమస్యలకు, జనరల్ సర్జన్ వైద్య సేవలు, నేత్ర పరీక్షలు నిర్వహించారు.. రోగులకు మందులు, మరియు ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. వైద్య బృందాలు , పిహెచ్సి సిబ్బంది సేవలందించారు.స్థానిక ప్రజలు ఈ శిబిరాన్ని ఎంతో ఆదరంగా స్వీకరించి, తమ గ్రామాల వద్దకే నిపుణుల వైద్యసేవలు అందించినందుకు ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ కు జిల్లా అధికారులకు,డాక్టర్లకు మరియు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి టీచర్ల ఎంపికలు అవకతవకలు.



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 12.టేకులపల్లి మండలం స్టేషన్ తడికలపూడి లో అంగన్వాడి టీచర్ ఆయాల ఎంపికలో అవకతవకలు జరిగాయి అంటూ గ్రామస్తులు ధర్నాకు దిగారు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా లేదని మెరిట్ ఆధారంగా ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు అంగన్వాడీ పోస్టులను కొందరు అమ్ముకుని అర్హులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పుట్టినరోజు వేడుకలు

కాకినాడ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్, 12 (తొలి సమయం) కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ స్థానిక ఇంద్రపాలెం గ్రామంలో ముసలమ్మ తల్లి గుడి ప్రక్కన బాలాజీ బ్యాంకర్స్ దగ్గర జనసేన కార్యాలయం వద్ద ఘనంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా ఇంద్రపాలెం గ్రామంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు గవర శ్రీరాములు ఆధ్వర్యంలో జనసేన నాయకులు మరియు కూటమి నాయకులందరూ పాల్గొన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభిమానులు కార్యకర్తలు నాయకులు తదితరులు సమక్షంలో కేక్ కట్ చేసిన గవర శ్రీరాములు మరియు కూటమి నాయకులు చేతుల మీదుగా ఘనంగా పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన పలువురు వక్తులు మాట్లాడుతూ ముందుగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియాచేసినారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో రూరల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గవర శ్రీరాములు మాట్లాడుతూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ను మంత్రిగా చూడాలని మానాయకుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని గవర శ్రీరాములు తెలిపారు.







# రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్





కాకినాడజిల్లా సెప్టెంబర్ 12, ( తొలి సమయం) జిల్లా పర్యటన నిమిత్తం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ కు విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యకలాపాలపై జాయింట్ కలెక్టర్లతో సమీక్షించేందుకు కలెక్టరేట్ కు వచ్చిన మంత్రి మనోహర్ కు జేసీ రాహుల్ మీనా, ఆర్డీవో ఎస్ మల్లి ఇతర జిల్లా అధికారుల మంత్రి మనోహర్ కు సాధర స్వాగతం పలికారు.

# బీసీల ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని వినతి

కాకినాడ జిల్లా కాకినాడ, సెప్టెంబర్ 12: ( తొలి సమయం) బీసీలకు ఆయా ప్రభుత్వాలు ఇచ్చిన ప్రధానమైన ఐదు హామీలను నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గుత్తుల రమణ నేతృత్వంలో వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి రామ్మోహన్రావుకు అందించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుత్తుల రమణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 34% అమలు చేయాలని అలాగే బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. భారతీయ మనువాద సమాజంలో అనాదిగా సామాజిక అణిచివేతకు, ఆర్థిక దోపిడీకి గురై అన్ని విధాల వెనక్కు నెట్టబడ్డ 139 బీసీ కులాలను ఆదుకోవాలని చెప్పారు. రజక, నాయి బ్రాహ్మణ వంట కులవృత్తులు, కుమ్మరి, కమ్మరి, గీత, నేత, చేనేత వంటి సామాజిక వృత్తులను బీసీలు చేస్తున్నారన్నారు. పెత్తందారీ వర్గాలు వారిని కులం, వృత్తి పేరుతో హేళంగా పిలుస్తున్నారు. అందువల్ల రక్షణ చట్టం అమలు చేస్తే చాలా వరకు వారిపై అవమానకరమైన వ్యాఖ్యలు తగ్గుతాయన్నారు. జనాభా దామాషా మేరకు బీసీలలో రిజర్వేషన్ 33 శాతం కల్పిస్తామంటూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిందని ఆ తరహాలోనే వారికి రిజర్వేషన్ కల్పించాలని చెప్పారు. 33 శాతం చట్టసభల్లోనూ, 34 శాతం స్థానిక సంస్థల్లోనూ రిజర్వేషన్ చేస్తామని శాసనసభలో నిర్మాణం చేసి కేంద్రాన్ని పంపాలని రమణ రమణ చెప్పారు.



కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ నియమించి సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఆ మేరకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి నోడల్ ఏజెన్సీల ద్వారా సక్రమంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. దీనివల్ల బీసీలకు ఆర్థిక పరిస్థితి మెరుగై వారి సాధికారికతకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అలాగే రాజధానిలో మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే స్మృతివనం ఏర్పాటు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని పెంచాలని రమణ సూచించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బడే కృష్ణ, వంకా మాలతి, ఎం మోనా, వి దుర్గా మంగతాయారు, బత్తుల భవాని, మన్నే నాగేశ్వరరావు, డివివి కుమారస్వామ, పెండ్యాల ఏసుబాబు, పరిమి శ్రీనివాస్, మల్లిపూడి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు కి సన్మానం.



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 12. ప్రభుత్వ కార్యక్రమం నిమిత్తం ఇల్లందు కు విచ్చేసిన భద్రాద్రి గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబుని సన్మానించిన కాపు సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు ,పింగళి హెూండ అధినేత పింగళి నరేష్, సంఘ నాయకులు ఆకుల చందర్, పగడాల చందు, గంగారపు శేషు, చాగల సంతోష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన నారాయణదాసు శ్రీనివాసులు

### సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 12 పెబ్బేరు మండలంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన సీనియర్పాత్రికేయుడు..పెబ్బేరు నమస్తే తెలంగాణ విలేకరి నారాయణదాసు శ్రీనివాసులును సన్మానించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజవర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు రామన్ గౌడ్, ఆంజనేయులు,నర్సింహా నాయుడు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, రవీందర్, మహేశ్వర రెడ్డి, నాయకులు యుగంధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రాంరెడ్డి, రాము, లక్ష్మణ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను, రైతుల కడగండ్లను తెలియజేస్తున్న క్రమంలో విలేకరులపై కేసు నమోదుచేయడం. దుర్మార్గమైన చర్య.దిండిగాల రాజేందర్.



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 12. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అసమగ్రా ప్రణాళిక మరియు అవగాహన లోపంతో రాష్ట్ర రైతాంగానికి సరియైన సమయంలో కావలసిన రసాయనిక ఎరువులను అందుబాటులో ఉంచకపోవడం వలన దాదాపు గత ఒకటిన్నర నెలల నుండి రైతులు తమకు కావలసిన యూరియా కోసం అర్ధరాత్రి ఎరువుల దుకాణాల ముందు మరియు సొసైటీ గోదాముల ముందు పడిగాపులు కాయవలసివస్తున్నది ముఖ్యంగా ఈ దుస్థితికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రైతులు ఎక్కడి వాళ్ళు అక్కడ ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ తమ నిరసనలను వ్యక్తపరచటం జరుగుతున్నది రాష్ట్రంలో రైతాంగం యూరియా కోసం చెప్పులు మరియు ఆధార్ కార్డులు లైన్లో పెట్టి సమయ సందర్భాలు లేకుండా ఎదురు చూడటం జరుగుతున్నది ఈ పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే క్రమంలో నిన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ ప్రతినిధి శ్రీ సాంబశివరావు మరియు జిల్లా వీడియో గ్రాఫర్ శ్రీ నాగరాజు గారు ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కొనిజర్ల మండలంలో లైవ్ కవరేజ్ ఇస్తూ రైతుల అభిప్రాయం సేకరిస్తున్న క్రమంలో పోలీసులు అట్టి కార్యక్రమంలో అంతరాయం కలిగించి వారిద్దరిపై కేసు నమోదు చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రైతుల కడగండ్లను ప్రభుత్వానికి తెలియజేస్తున్న క్రమంలో వారిపై కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం వెంటనే అట్టి కేసు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## శ్రీ సర్వరాయ షుగర్స్ బాటిలింగ్ యూనిట్ ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలుపు

### మంచి అగ్రిమెంట్ చేస్తాం కార్మికులకు ధన్యవాదములు

### ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు



కాకినాడ జిల్లా సెప్టెంబర్ 12, (తొలి సమయం)కేశవరం, శ్రీ సర్వరాయ షుగర్స్ బాటిలింగ్ యూనిట్ లో మెజారిటీ గుర్తింపు ఎన్నికల కోసం జరిగిన ఎన్నికల్లో సోదర కార్మిక సంఘం సిఐటియు పై ఏఐటీయూసీ పావురం గుర్తు గెలుపొందింది. దీంతో ఏఐటీయూసీ కార్మికులు పెద్ద ఎత్తున ఫ్యాక్టరీ ఎదుట జువ్వలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ పోటీ సంఘం మాపై అనేక తప్పుడు ఆరోపణలు అవాకులు చెవాకులు మాట్లాడిన కార్మికలోకం ఏఐటీయూసీ నాయకత్వం యూనియన్ అధ్యక్షులు గారపాటి రామారావు పై నమ్మకం ఉంచి పావురం గుర్తుపై ఓటు వేచి గెలిపించందందుకు కార్మిక సోదరీ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు అధ్యక్షులు జి రామారావు మాట్లాడుతూ మంచి వేతన అగ్రిమెంట్ చేస్తానని ఏఐటీయూసీ మధు కార్మికుల సమస్యలను పరిష్కార చేస్తామని హామీ ఇచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా పోరం జిల్లా కన్వీనర్ పి లావణ్య, యూనియన్ కార్యదర్శి దున్నే రాంబాబు, పితాని శ్రీధర్, సింగంపల్లి మరిడయ్య, బండారు రాజు, విద్యార్థి యువజన నాయకులు చింతలపూడి సునీల్, పి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు

## అదనపు కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ శ్రేణులు




తొలిసమయం కొత్తగూడెం, సెప్టెంబర్ 12 : భద్రాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాలరావు జన్మదినం సందర్భంగా రెవిన్యూ మంత్రి క్యాంప్ ఆఫీస్ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ గా వేణుగోపాలరావు అందిస్తున్న సేవలను ప్రశంసిస్తు ఆయన రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, పీతాంబరం, రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, పోస్ట్ ఆఫీస్ వాసు, కేకే శ్రీను, లక్ష్మణ్ అగర్వాల్, గొల్ల శ్రీను, కున్సోత్ కిషన్, సుందర్ లాల్ కోరి, కేకే మున్నా, తదితరులు పాల్గొన్నారు.

# రాకపోకలు లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

### రోడ్డు తెగిపాయే రాకపోకలు నిలిచిపాయే

### బిల్లులు సగం సగం రోడ్డు ఆగమాగం

### రహదారి అస్తవ్యస్తం ప్రయాణం గందరగోళం

### శాశ్వత పరిష్కారం చూపరా

### బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్





తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 12 పెబ్బేరు మండలం లోని కృష్ణారెడ్డిపేట దగ్గర ఉన్నటువంటి రోడ్డు తెగిపోయి.రాకపోకలు నిలిచిపోతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోరా అని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారుశుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిల్ల శేరుపల్లి సమీపంలో తెగిపోయిన రోడ్డును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగుపై బ్రిడ్జినిర్మాణంపూర్తికాకపోవడంతో నిన్న కురిసిన వర్షానికి రోడ్డు తెగిపోయి రహదారి అస్తవ్యస్తమై... ప్రజల ప్రయాణం గందరగోళంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.దాదాపు 50 గ్రామాల ప్రజలు, పెబ్బేరు, ఇతర దూరప్రాంతాలకు వెళ్లే ఎంతో మంది విద్యార్థుల రాకపోకలు పూర్తిగానిలిచిపోయాయన్నారు.చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవటంతోనే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయటంలో కాంట్రాక్టరు శ్రద్ధ చూపటం లేదని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి సారించి కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు దేవర శివ, రాఘవేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్,యశ్వంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం





### -ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

### -మంత్రి మనోహర్ వెల్లడి

కాకినాడ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12,( తొలి సమయం) కాకినాడ, సెప్టెంబర్ 12: 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్లో రాష్ట్రం లో రైతుల నుండి 50 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు లక్ష్యం చేపట్టామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, విసి ఎండి మనజీర్ జిలాని సమూన్లతో కలిసి పూర్వ ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డియంలు, డిఎస్ఓలు, వ్యవసాయ, రెవెన్యూ, సహకార, మార్కెటింగ్, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో ప్రాంతీయ సమావేశం నిర్వహించి 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రణాళికపై చర్చించి లక్ష్యాలను నిర్ధేశించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ గత యేడాది ఖరీఫ్ సీజను సేకరణలో తీసుకున్న మంచి ప్రణాళికలు చేపట్టామని రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి 48 గంటలలోపే చెల్లింపులు చేపట్టామని చెప్పారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలో 7.67 లక్షల మంది రైతుల నుండి 12,557 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయడమే కాక గత ప్రభుత్వం రైతులకు బకాయిపెట్టి వెళ్లిన 1674 కోట్ల మొత్తాన్ని కూడా కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందన్నారు. 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణలో గోనె సంచులు, రవాణా వాహనాల పరంగా ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు కార్యాచరణతో సంసిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటలు ముందే అక్టోబరు రెండవ వారానికే కోతకు వస్తున్నందున అన్ని జిల్లాలో ధాన్యం మార్కెట్కు వచ్చేందుకు నాలుగైదు రోజుల ముందే సేకరణ కేంద్రాలను ప్రారంభించాలని, ఇందుకు సిబ్బందికి అవసరమైన పిపిసి కేంద్రాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని 1234 రైతు సేవా కేంద్రాలను, 691 రైసు మిల్లులను అనుసంధానం చేసి సేకరణ ప్రక్రియను రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు. గత ఖరీఫ్ సీజనలో రాష్ట్రంలో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ చేసామని, అధిక దిగుబడుల అంచనా, కేంద్రం జారీచేసిన అదనపు కేటాయింపులతో 2025-26 ఖరీఫ్ సీజనులో రాష్ట్ర చరిత్రలో తొలి సారి అత్యధికంగా 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంను చేపట్టామన్నారు. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమగోదావరి జిల్లాలో 5 లక్షలు, బిఆర్ఏ కోనసీమ జిల్లాలో 3.50 లక్షలు, కాకినాడ జిల్లాలో 3 లక్షలు, ఏలూరు జిల్లాలో 4 లక్షలు వెరసి 19.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉమ్మడి గోదావరి జిల్లాలోనే సేకరణ జరగనుందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వరి సాధారణ రకాలకు 2369 రూపాయలు, ఏ గ్రేడ్ రకాలకు 2389 రూపాయలకు పెంచి మద్దతు ధరలను ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో రైతులను నుండి కొనుగోలు చేసిన ఫైన్ రకాల ధాన్యాన్ని 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల భోజన పథకానికి బియ్యంగా సరఫరా చేస్తున్నామని, ఈ ఖరీఫ్ సీజనులో రైతుల నుండి ఫైన్ రకాల ధాన్యం సేకరకణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి మిల్లర్ల నుండి బ్యాంకు గ్యారెంటీలను ఆన్లైన్ ద్వారా సేకరిం చాలని మంత్రి తెలిపారు.

సమావేశంలో తొలుత పౌర సరఫరాల సంస్థ విసి ఎండి మనజీర్ జిలాని సమూన్ ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంస్థ రూపొందించిన ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆన్లైన్ పోర్టల్ గురించి అధికారులకు వివరించారు. ఈ పోర్టల్లో రైతు సేవా కేంద్రాలు, సిబ్బంది, కొనుగోళ్లు చెల్లింపులు వాహనాలు వెబ్రిట్లు మాయిశ్చర్ మీటర్లు, గోనెసంచులూ మిల్లులు ఫీడ్ బ్యాక్ తదితర సమాచారాన్ని పొందుపరచాలని అధికారులకు సూచించారు

ఈ సమావేశంలో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, తూర్పు గోదావరి జిల్లా డియం గణేశ్ కుమార్, ఏలూరు జిల్లా డియం పిఎస్ఆర్ మూర్తి ఆయా జిల్లాలలో 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణకు చేపట్టిన చర్యలను మంత్రి నాదెండ్లకి వివరించారు.

# ఆదివాసి నాయకులు ,ప్రజా ప్రతినిధుల బెదిరించడం సరికాదు.

### ఆదారాలు ఉంటే ప్రజా స్వామ్య యూతంగా సుప్రీం కోర్టు లో న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని లంబాడాలకు

### సూచించిన ఆధార్ సోసిటీ నాయకులు



తొలి సమయం, డెస్క్ హైదరాబాద్/ భద్రాద్రి కొత్తగూడెం : జిల్లా కేంద్రంలొ కొత్తగూడెం క్లబ్ నందు అన్ని ఆదివాసీ సంఘాల అధ్యర్యంలో సమావేశం నిర్వహించారు . ఆధార్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి పోడియం బాలరాజు, సనప కోటేశ్వర్ తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఆదివాసీ ప్రజాప్రతినిధులు తెల్లం వెంకట్రావు , సోయం బాపూరావు పై అనుచిత వాక్యలు చేస్తున్న లంబాడా నాయకులు మీ దగ్గర ఆధారాలు ఉంటే సుప్రీమ్ కోర్టులో ఇవ్వాలని అన్నారు ప్రజాస్వామ్య యుతంగా సుప్రీం కోర్టులో కేసు వేసిన మా నాయకులను భయపెట్టడం మానుకోవాలని సూచించారు . అలాగే లంబాడా తొలగింపు విషయంలొ ఆదివాసీలు ప్రతి గుడాన్ని చైతన్య పరుస్తూ దొర, పటేల్ ఆధ్వర్యంలో ప్రతి గూడెన్ని జోడెన్ ఘాట్ యుద్ధ క్షేత్రాలుగా మార్చుటానికి అన్ని ఆదివాసీ సంఘాలు ఐక్య%శీ%గా కార్యక్రమలు చేపట్టుటకు మరియు జేఏసీ ఏర్పాటుకు తీర్మానం చేయటం జరిగింది అన్నారు అదే విదంగా అన్ని మండల కేంద్రాలలో స్థానిక ప్రభుత్వ అధికారులకు లంబాడిల తొలగింపు అంశాలపై వినతి పత్రాలను ఇవ్వాలి అని తీర్మానం చేశారు త్వరలో జిల్లా కేంద్రంలో ఆదివాసీ తెగల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలియజేసారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342 ప్రకారం లంబాడీలను %ూు% జాబితాలో కలపలేదు అని, పక్క రాష్ట్రాల నుండి లక్షలాదిగా అక్రమంగా వలస వచ్చి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసీ రిజర్వేషన్లను పొందడం దారుణం అన్నారు, ఆదివాసీలకు అందాల్సిన విద్యా, ఉద్యోగాలు కేవలం లంబాడీలు దోచుక పోతున్నారని,వారికి ఈ దేశ మూలవాసులైన ఆదివాసీ తెగలకు కేటాయించిన %ూు% హెూదా వర్తించదని అన్నారు. మాజీ ఎంపీ సోయం బాబూరావు , ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కు ఆదివాసీ సమాజంలోని అన్ని సంఘాలు అండగా ఉంటాయని ఈసందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో దారబోయన రమేష్,(తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి),ఈసల సురేష్ ( ఏ ఎస్ పి ) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, బుగ్గ రామనాథం( ఏ ఈ డబ్ల్యూ సి ఏ రాష్ట్ర కార్యదర్శి) తెల్లం నరసింహారావు, వాసం శ్రీకాంత్, కల్తీ రాంప్రసాద్, ముక్తి రాజు( రాష్ట్ర తుడుందెబ్బ కన్వీనర్,) సెటిపల్లి శ్రీను ( ఆదివాసీ సేన) , గణిబోయన శ్రీను , జెజ్జెర లింగేశ్వర రావు ఏ ఈ డబ్ల్యూ సి ఏ జిల్లా కార్యదర్శి), పునేం శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ,కోడెం వెంకటేశ్వర్లు (తుడుందెబ్బ కన్వీనర్,) పూసం సుధీర్, పాయం లక్ష్మి నరస్సు, సిద్దబోయిన నరసింహారావు, కోరెం కృష్ణ, వట్టం కార్తీక్ , ఊకె రామకృష్ణ ( తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి) కోరం కనకయ్య తదితరులు పాల్గొన్నారు...

దిన పత్రిక
తొలి సమయం



## అనాసాగరం గొర్రెల సంఘానికి జానయ్యచేసిన సేవలు మరువలేనివి.

## నోముల జానయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లిబాబు యాదవ్.



తొలి సమయం, ఖమ్మంసెప్టెంబర్, 12.నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామానికి చెందిన మాజీ గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు నోముల జానయ్య అనారోగ్యం తో మరణించారు. జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ మల్లి బాబుయాదవ్ జానయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, జానయ్య లేని లోటు తీర్చలేనిదని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఓదార్చి నేనున్నానంటూ భరోసా కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల జానయ్య చాలా సౌమ్యులని, అనాసాగరం గ్రామ గొర్రెల సంఘానికి దాదాపు 15 సంవత్సరాల పాటు చేసిన సేవలు మరువలేనివని,ఏదయినా సమస్య వస్తే జిల్లా సంఘానికి తెలియజేసి సమస్య ను పరిష్కారం చేసుకునేవారని, అలాంటి వ్యక్తి మన మధ్యలేక పోవడం చాలా బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు. వారి మరణంతో వారి కుటుంబంతో పాటు గ్రామమంతా కన్నీటి పర్యంతమైంది. యాదవులు భారీ ఎత్తున చేరుకొని అంత్యక్రియలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు యడ్ల తిరుపతయ్య జిల్లా యూనియన్ మాజీ డైరెక్టర్ మల్లెబోయిన శ్రీనివాస్, గట్టు సింగారం గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు భారీ మల్సూర్, మరియు యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ ఆద్వర్యం లో సేవ్ ఆర్టీసీ డే సందర్భంగా నిరసన బ్యాడ్జీలు ధరించిన ఆర్టీసీ కార్మికులు




తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 12.విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేయాలని,ఆర్టీసీ లకు నిధులు ఇవ్వాలని, ఆర్టీసీ లను పరి రక్షించాలని కోరుతూ సెప్టెంబర్ 12 న సేవ్ ఆర్టీసీ డే పిలుపు లో భాగంగా నిరసన బ్యాడ్జీలు ధరించారు, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని, పేస్కేలు వెంటనే చేయాలని , ఎస్ బీటీ,ఎస్ఆర్ బీఎస్ సీసీ ఎస్ కు నిధులు ఇవ్వాలని కోరుతూ ఇల్లందు డిపో ఎదుట నిరసన బ్యాడ్జీలు ధరించారు.డిపో కార్మికులు పాల్గొన్న ఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్త గూడెం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ అబ్దుల్ నబి, ఇల్లందు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ గారు , ఇల్లందు డిపో ఎస్ డబ్ల్యూ ఎఫ్ సెక్రటరీ జే ఉపేంద్ర చారి,ప్రసంగించారు.కార్యక్రమంలో అధ్యక్షులు ఐ వెంకటేశ్వర్లు, ట్రేసరర్ వేమూరి నాగరాజు, ఉపాధ్యక్షులు పీ ఎల్ రావు,సహాకార్యదర్శులు డి.అంజయ్య, షేక్. నసీరుద్దీన్, అశోక్, సురేష్, బిక్షమయ్య,వెంకయ్య, వేణు,మహేశ్వరి,మహిళా కన్వీనర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి..

## మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 12 2025:ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి , మహబూబాబాద్ టౌన్ పరిధిలోని నర్సంపేట బైపాస్ జంక్షన్లో వ్యాపారం చేస్తున్న షాపు యజమానులతో మరియు రోడ్డుకు ఇరుప్రక్కల పుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి దగ్గరకు వెళ్ళి ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించకుండా తమ తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని తెలిపినారు, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని, అస్తవ్యస్తంగా వెహికల్స్ పార్కింగ్ చేస్తున్నారని ప్రజారవాణాకు మరియు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియపరచినారు.

# అంగరంగ వైభవంగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దశాబ్ది జెండా ఆవిష్కరణ

తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెంసెప్టెంబర్, 12.ఈరోజు సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం యందు సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమము అంగరంగ వైభవముగా జరిగింది సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ చేతుల మీదగా జెండా ఆవిష్కరించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక న్యాయం- రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా దశాబ్ద కాలంగా లంబాడి, బంజారాల మనుగడ సాధనకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన.ఆనాడు సంత్ శ్రీ తపస్వి రామరావు మహారాజ్ గారి చేతుల మీదగా ఆవిర్భావించి యుద్ధానికి సిద్ధం కండి అని చేతిలో ఆయుధం ఇచ్చి ఆశీర్వదించినటువంటి మహానీయుడి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై, అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నేటికీ పది సంవత్సరాలు కావస్తుంది... ఈ దశాబ్ద కాలంలో లంబాడి గిరిజన హక్కుల సాధనకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకుని ప్రతి బంజారా బిడ్డల స్థితిగతుల గురించి సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఎప్పటికప్పుడు వారిని సమీకరించి ఓటు చైతన్యం, రాజకీయ చైతన్యం పరచడంలో అలసట లేకుండా ముందడుగు వేసి ఎన్నో ఫలితాలను సాధించి జాతికి అంకితం చేయడం జరిగింది... స్వతంత్రం వచ్చి నేటికి 79 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ... అలాగే ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడి,బంజారా గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడటం లేదు. ఈ దశాబ్ద కాలంలో చేసినటువంటి పోరాటా ఫలితం రేపటి రూపానికి మరో మార్గదర్శకంగా ఉండాలనే ఆలోచనతోటి ఈ రాష్ట్రంలో ఉన్నబడినటువంటి లంబాడి గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పూరించాలనే



సంకల్పంతోముందుకు కదులుతున్నాం అని అన్నారు అదేవిధంగా సేవాలాల్ సేన దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ వివిధ సంఘాలు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ రాజేష్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బానోతు లాల్ సింగ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రమేష్ నాయక్, జగదంబ ప్రజా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సేవల శ్రీ, శంకర్ సాదు,బంజారా సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ ,గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్, భారతీయ బోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ నాయక్, ఉద్యోగ సంఘ నాయకులు టి జి టి టి ఎఫ్ రమేష్ నాయక్ హత్తి రామ్ నాయక్ తదితర సంఘాలు వారి యొక్క పూర్తి మద్దతును ఈ కార్యక్రమానికి తెలియజేశారు వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమానికి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సేవాలాల్ సేన ఉద్యమాభి వందనాలు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కాకార్యదర్ రేఖ్య నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి నాయక్, టి టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్, గుగులోతు శ్రీను నాయక్ , పూర్ణ చందర్ , బానోతు శ్రీనివాస్ ,సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కేశవ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు మాలోతు అశోక్ నాయక్, జానకిరామ్ నాయక్, మోహన్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అంతా శుభమే

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

తొలిసమయం పాల్వంచ, సెప్టెంబర్ 12 : అమ్మదయ ఉంటే అందరికీ మంచే జరుగుతుందని అందరూ అమ్మను భక్తితో పూజించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 22 తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరగనున్న శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని బొల్లేరు గూడెం రామాలయం సెంటర్లో భద్రకాళి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాల సన్నాహక కార్యక్రమాలను శుక్రవారం కర్ర పూజ తో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ అమ్మవారిని నిత్యం కొలవాలని తల్లి కరుణాకటాక్షాలు అందరికీ లభిస్తాయని అన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల తో పాటు అతిధులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పత్యం సురేష్, సత్తెనపల్లి శ్రీనాథ్, సింగారపు రమేష్, ఇమ్మడి సాయి, కేశబోయిన కోటేశ్వరరావు, బద్దికిషోర్, కలగట్ల నాగిరెడ్డి, బాడిషా



శంకర్రావు, వై వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్, వల్లపు యాకయ్య, కాపర్తి వెంకటాచారి, అశ్విన్, సాంబశివరావు, సాగర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత ఉపరాష్ట్రపతికి వేతనం ఉండదు.. మరి ఆయనకు ఆదాయం ఎలా వస్తుంది?

పార్లమెంట్‌లో రాజ్యసభ బాధ్యతలను పూర్తిగా చూసుకునే చైర్మన్ హోదా ఉంటుంది. అలాంటిది ఉపరాష్ట్రపతి జీత భత్యాలు, భారత ప్రభుత్వం నుంచి అందే సౌకర్యాలు, పెన్షన్, ఇతర సదుపాయాలు అన్ని ఉంటాయి. ఉపరాష్ట్రపతికి దేశ ప్రధానమంత్రి లాగా ప్రత్యేక వేతనం అంటూ ఉండదు..

: మన దేశంలో అత్యున్నత పదవి రాష్ట్రపతి. రాజ్యాంగబద్ధంగా భారతదేశ రెండో అత్యున్నత పదవి ఉపరాష్ట్రపతి. దేశానికి కొత్త ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ వచ్చారు . సెప్టెంబర్ 9న జరిగిన ఎన్నికల్లో ఆయన ఇండియా అలయన్స్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని 152 ఓట్ల తేడాతో ఓడించారు. కానీ దేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన ఉపరాష్ట్రపతి సాధారణంగా రెగ్యులర్ జీతం పొందరని మీకు తెలుసా ? ఇది కొంచెం వింతగా అనిపించవచ్చు. ఇది ఎందుకంటే ఉపరాష్ట్రపతి జీతం రాజ్యసభ చైర్మన్ పదవికి నేరుగా ముడిపడి ఉంటుంది.

పార్లమెంట్‌లో రాజ్యసభ బాధ్యతలను పూర్తిగా చూసుకునే చైర్మన్ హోదా ఉంటుంది. అలాంటిది ఉపరాష్ట్రపతి జీత భత్యాలు, భారత ప్రభుత్వం నుంచి అందే సౌకర్యాలు, పెన్షన్, ఇతర సదుపాయాలు అన్ని ఉంటాయి. ఉపరాష్ట్రపతికి దేశ ప్రధానమంత్రి లాగా ప్రత్యేక వేతనం అంటూ ఉండదు. రాజ్యసభ ఛైర్మన్‌గా ఆయన పొందే జీతం నెలకు దాదాపు రూ. 4 లక్షలు. ఈ జీతం పార్లమెంట్ చట్టం, పార్లమెంటేరియన్ల జీతాలు, భత్యాల చట్టం, 1953 ప్రకారం నిర్ణయించింది. ఉపరాష్ట్రపతి పదవికి ప్రత్యేక జీత నిబంధన లేదు. అందుకే ఆయన కార్యనిర్వాహక ఛైర్మన్‌గా తన వేతనంపై ఆధారపడి ఉంటారు.ఉపరాష్ట్రపతికి ఈ సౌకర్యాలు లభిస్తాయి: వేతనం అందుకోకపోయినా ఉపరాష్ట్రపతికి అనేక ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తారు. ఢిల్లీలోని లుటియెన్స్ జోన్‌లో ఉన్న విలాసవంతమైన ప్రభుత్వ నివాసాన్ని ఆయనకు ఉచితంగా అందిస్తారు . ఈ నివాసానికి ఎలాంటి అద్దె ఉండదు. దీనితో పాటు ఉపరాష్ట్రపతికి రోజువారీ భత్యం, ప్రయాణ భత్యం, మెరుగైన వైద్య సౌకర్యాలు, అనేక ఇతర



భత్యాలు కూడా లభిస్తాయి.

భద్రత పరంగా, వారికి ( స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ), %% ం సెక్యూరిటీ కవర్‌తో సహా అత్యున్నత స్థాయి భద్రత లభిస్తుంది. ఆయన సిబ్బంది కూడా పెద్దగానే ఉంటుంది. వ్యక్తిగత కార్యదర్శులు , అధికారులు, భద్రతా సిబ్బందితో సహా వారికి స్వతంత్ర ఉపాధ్యక్ష కార్యాలయం ఉంటుంది. దీనిలో అన్ని పరిపాలనా సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. దేశీయ, విదేశీ పర్యటనల ఖర్చును ప్రభుత్వం పూర్తిగా భరిస్తుంది. విదేశీ పర్యటనలపై వారికి ఉన్నత స్థాయి గౌరవం, ప్రోటోకాల్ కూడా ఉంటుంది.


పదవిని విడిచిపెట్టిన తర్వాత కూడా మాజీ ఉపరాష్ట్రపతికి ప్రభుత్వం అనేక సౌకర్యాలను అందిస్తుంది. వీటిలో జీవితకాల పెన్షన్ కూడా ఉంటుంది. ఇది ఆయన ప్రస్తుత జీతంలో 50 శాతం. అదనంగా ఆయన టైప్ -8 బంగ్లా , పర్సనల్ సెక్రటరీ, అసిస్టెంట్, సెక్యూరిటీ, డాక్టర్, ఇతర సిబ్బంది సేవలను పొందుతూనే ఉంటారు. దీనితో పాటు మాజీ ఉపరాష్ట్రపతి మరణం తరువాత ఆయన భార్యకు టైప్ -7 బంగ్లా, కొన్ని ఇతర సౌకర్యాలు కల్పిస్తుంది ప్రభుత్వం.

ఉపరాష్ట్రపతికి శాలరీస్ అండ్ అలవెన్సెస్ ఆఫ్ పార్లమెంట్ ఆఫీసర్స్ యాక్ట్ 1953 ప్రకారం.. జీతభత్యాలను చెల్లిస్తారు. ఎందుకంటే.. రాజ్యసభకు ఆ వ్యక్తి చైర్మన్(ఎక్స్ అఫీషియో)గా వ్యవహరించాల్సి ఉంటుంది కాబట్టి. అందుకే స్పీకర్‌లాగే ఉపరాష్ట్రపతికి వేతనం, ఇతర బెనిఫిట్లు అందుతాయి.


దిన పత్రిక తొలి సమయం



# సైనసైటిస్‌కు స్వస్తి




**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మోయిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. **అక్యూట్ సైనసైటిస్**
2. **సబ్ అక్యూట్ సైనసైటిస్**
3. **క్రానిక్ సైనసైటిస్**

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4–8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8–10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7– 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



## వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!


శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషి మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్ధాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది.

# చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?



పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు. యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!



**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**

హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101